నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 14 అక్టోబర్ 2024 | పేజీలు 11

## నియోజకవర్గ అభివృద్ధిని, నిధులను అడ్డుకునేందుకు మాజీ ఎమ్మెల్యే యత్నం

ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి పోలీసులకు ఫిర్యాదు



వివరాలు 4లో

# మండలంలో అటకెక్కుతున్న ప్రజాపాలన..!

◆ఆ శాఖ, ఈ శాఖ కాదు... అన్ని శాఖలు అంతే ◆సచివాలయాల గురించి చెప్పనక్కర్లేదు




**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా మూడు నెలలు ముగియడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వందరోజుల పండగ జరుపుకుంటున్న తరుణంలో రేణిగుంట మండలంలో ప్రజలు మాత్రం ఆ వంద రోజులు పండగకు ఇంకా దూరంగానే ఉంటున్నారు. గడిచిన ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ఫలితాలలో ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపుకు ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంది రేణిగుంట మండలం. ఈ రేణిగుంట మండలానికి, మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలకు నేడు అడిగే పెద్ద (రాజకీయ) ఆచరణ లో పెట్టలేని అధికారులు పూర్తి స్థాయిలో కరువయ్యారు.**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్‌రెడ్డి ఎన్నికైన నాటి నుండి నేటి వరకు మండలస్థాయిలో అధికారులతో కనీస సాధారణ సమావేశం, కానీ అధికారిక సమావేశం కూడా నిర్వహించకపోవడంతో అటు మండలస్థాయి అధికారులు, ఇటూ 19 పంచాయతీల కార్యదర్శులు వారికి తోచినట్టు, తోచిన విధంగా విధులు నిర్వహిస్తూ ప్రజలను తీవ్రస్థాయిలో కష్టాల పాలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో కారణంగా ఏ స్థానంలో ఎవరికి దక్కుతుందో మనకెందుకులే అని అనుకుంటూ మండల వ్యాప్తంగా ఉన్న 19 పంచాయతీల్లో అందరు కాకపోయినా కొందరు మాత్రం అంటి అంటున్నట్టు వ్యవహరిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో రేణిగుంట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేణిగుంట పంచాయతీలో గడిచిన నెలలో సుమారు పది రోజుల నుండి రేణిగుంట పంచాయతీకి రావలసిన తెలుగు గంగ నీళ్లు అందక అల్లాడుతున్నా పంచాయతీ పాలకవర్గం గానీ, పంచాయతీ అధికారులు కానీ తమకేం పట్టనట్టు వ్యవహరిస్తు నిద్రావస్థలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీ పరిధిలో ప్రజల తాగునీటి సమస్య తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో పంచాయతీ పరిధిలో చక చక నాలుగు బోర్లు వేసి తాగునీరు అందించారు. అనంతరం ఆ తర్వాత పంచాయతీలో కానీ మండల వ్యాప్తంగా ఏ ఒక్క అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు

మిగతా 2లో

## జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం

### అధికారులు అప్రమత్తంగా ఉండండి
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ఈ నెల 14 నుండి 16 వరకు రాయలసీమ జిల్లా ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికలను నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను, ఆర్‌డిఓలు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ప్రాణ నష్టం, పశునష్టం,ఆస్తి నష్టం జరగకుండా అన్నిముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్థాయిలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను, శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్నవారు పూరిగుడిసెల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. సచివాలయ సిబ్బంది కూడా వారి పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించేలా భాధ్యతగా ఉండాలని ఆదేశించారు.



చెరువులు, వాగులు, వంకలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ రెవిన్యూ అధికారులను, భారీ వర్షాలకు విద్యుత్ సరఫరా అంతరాయం జరగకుండా మందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బంది అందుబాటులో ఉండాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశిస్తూ. జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, పశునష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అన్ని శాఖలు సమర్ధవంతంగా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ధ్వజావరోహణంతో ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో తొమ్మిది రోజులు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7గంటలకు బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. అనంతరం ధ్వజావరోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నాలుగు రోజులు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రానున్న నాలుగు రోజుల్లో అక్టోబర్ 14 నుండి 17 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయం స్థాయి సిబ్బందితో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుండి సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు జెసి శుభం బన్సల్. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ వెల్లడించిన మేరకు నైరుతి బంగాళాఖాతంలో సోమవారానికి అల్పపీడనం ఏర్పడనుందనే హెచ్చరికలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల అక్టోబర్ 14 నుండి 17 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నేడు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహణ రద్దు చేస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు విషయాన్ని గమనించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వ్యయ ప్రయాసలకోర్చి రావద్దని, అలాగే డివిజన్, మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు కూడా రద్దు చేస్తున్నట్లుగా తెలుపుతూ, జిల్లాకు భారీవర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారికి రత్నాంగి అలంకారం

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ మధ్వెంకట రామమూర్తి ఆలయంలో జరుగుతున్న పెరటాశి మాసం వేడుకల్లో భాగంగా నాలుగవ శనివారంను పురస్కరించుకొని స్వామి వారికి రత్నాంగి అలంకారం చేసి భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు, శనివారం స్వామి వారి ఆలయాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్థసారధి దంపతులు దర్శించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ అనంతకుమార్ దీక్షితులు అధ్వర్యంలో జరుగుతున్నా పెరటాశి మాసం వేడుకలను పురస్కరించుకొని ఆలయం వద్ద దాతల సహకారంతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలు పంపిణిలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్, బీరక రాంబాబు, వెంకటేశ్వర్లు,మాదరపాక సురేష్ పాల్గొన్నారు.



## బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన ముద్దాయికి రిమాండ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధి ఆరుసంవత్సరాలు వయస్సు గల బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు పరిచారు. ఆదివారం కేసు దర్యాప్తులో భాగంగా రాబడిన నమ్మకమైన సమాచారంపై శ్రీకాళహస్తి- పిచ్చాటూరు మెయిన్ రోడ్డు పక్కన గల బంగారం టెంపుల్ వద్ద ఈ కేసులో సంబంధిపడిన ముద్దాయి అంజూరు ముని కన్నా, తండ్రి రామయ్య, జ్ఞానాంబ కండ్రిగ గ్రామం, తొట్టంబేడు మండలం అను వ్యక్తిని అరెస్టు చేసి అతడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచగా సదురు ముద్దాయికి మేజిస్ట్రేట్ 15రోజులు జ్యుడీషియల్ రిమాండ్ ఇవ్వడం జరిగిందని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు.



## మహారాజ డెకార్స్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమహారాజ డెకార్స్ షోరూంను దసరా సందర్భంగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని హాజరై శ్రీమహారాజ డెకార్స్ షోరూలను ఆరంభించారు. ఈ సందర్భంగా శ్రీమహారాజ డెకార్స్ షోరూం అధినేత కొల్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ ఆధునాతనమైన, నాణ్యమైన ఇంటి అలంకరణ వస్తువులను సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో శ్రీమహారాజ డెకార్స్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందులో కర్టన్స్. బెడ్సీట్స్, టవల్స్, బ్లైండ్స్, వాల్ పేపర్స్ వంటి బ్రాండెడ్ కంపెనీలకు చెందిన వస్తువులను కాస్ట్ టూ కాస్ట్కి అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాల్ నాయుడు, సుధాకర్ చౌదరి, చిల్లీస్ అధినేత అంజి, తాజ్ హెూటల్ అధినేత జయచందర్ రాజు, రామ్మోహన్ వర్మ. స్నేహితులు, శ్రేయాభిలాషులు పాల్గొన్నారు.



## మండలంలో అటకెక్కుతున్న ప్రజాపాలన

(మొదటిపేజీ తరువాయి)

ఏ మాత్రం ఎక్కడ కూడా కనిపించలేదు.

**సచివాలయ సిబ్బంది తీరు చెప్పనక్కర లేదు...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి నిత్యం ఏదో ఒక సమస్యలతో ప్రభుత్వం సతమతమవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కొరకు పూర్తిస్థాయిలో దృష్టి సాధించకపోవడంతో సంక్షేమ పథకాలపై ఇప్పటివరకు దృష్టి పెట్టక పోవడంతో కొందరు గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యాలయానికి, గ్రామ సచివాలయానికి వచ్చే పేదలకు, సంక్షేమ పథకాలు అందే లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వంపై కొంతమేర అసత్య ప్రచారం చేస్తూన్నతీరు రేణిగుంట మండల పరిధిలో కొన్ని గ్రామ సచివాలయంలో తరచూ వినపడుతోంది. గడిచిన ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఈ ప్రభుత్వంలో ఇంతవరకు సంక్షేమ పథకాలపై ఎటువంటివి కూడా సమాచారం అందించలేదని వ్యంగ్యంగా మాట్లాడుతూ వ్యవహరిస్తున్నారని తరచూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రేణిగుంట మండల పరిధిలో, పట్టణ పరిధిలో గ్రామ సచివాలయంలో కొందరి సచివాలయ సిబ్బంది తీరు ఎలా ఉంటుందంటే ప్రస్తుత ప్రభుత్వం కంటే గడిచిన ప్రభుత్వ పరిపాలన తీరు మెరుగ్గా ఉందని అంతర్గతంగా గత ప్రభుత్వానికి ప్రచారం చెరలేపుతున్నారు. ముఖ్యంగా ప్రజలకుప్రభుత్వానికి సంక్షేమ పథకాలు గుర్తించి అందించే శాఖల అధికారులైతే ఇక చెప్పనక్కర్లేదు. అందులో కూడా కొందరు గత ప్రభుత్వ సానుభూతిపరులుగా వ్యవహరిస్తూ వారి యొక్క ఉద్యోగ నియమాకల ప్రస్తావన తెస్తూ గత ప్రభుత్వమే తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఈ ప్రభుత్వం ఇంత వరకు ఏమి చేయలేదని సచివాలయ కార్యాలయంలో అంతర్గత సంభాషణలు జరుపుతున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందిలో కొందరు ఈ ప్రాపగండానికి ఆద్యం పోస్తున్నారు. దీనికి స్థానికలు తెలిపిన ప్రధాన కారణం ఏమిటంటే స్థానిక మండలంలో స్థానికులుగా విధులు నిర్వహించడంతో అందరు కాకపోయిన కొందరు మాత్రం గత ప్రభుత్వానికి విధేయులకు వ్యవహరిస్తూన్నారు. ఇకనైనా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ తీసుకొని మండల వ్యాప్తంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పరిపాలన సక్రమంగా జరిగే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## గంగమ్మ దేవస్థానంనకు ఐయస్ఓ ధ్రువీకరణ పత్రం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఏదేని సంస్థ నాణ్యత, భద్రత, సామర్థ్యం, పనితీరుని నిర్ధారించడానికి ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ దోహదపడుతుంది. వ్యవస్థ పనితీరును నిర్ధారిస్తు ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు విశేషమైన చరిత్ర ఉంది. దట్టమైన అటవి ప్రాంతంలో కొండపైన ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతొంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మగా అమ్మవారు ఇక్కడ కొలువై ఉన్నారు. భక్తుల కోరికలను పుష్పం అడుగుటద్వారా నివృత్తి చేసుకొనుట, పంటలకు పట్టిన చీడపీడలను తొలగించుటకు అమ్మవారి పవిత్ర తీర్థం చల్లుటకు ప్రసిద్ధిగాంచినది ఈ క్షేత్రం. ప్రస్తుతం ఉప కమిషనరు హెూదాలో భక్తులకు సేవలందిస్తున్న దేవాలయం. హిందూ ధర్మం గురించి, ఆలయ నమ్మకం, విశిష్టతను గుర్తిస్తూ, నిర్ధారిస్తూ ఐసియల్ సంస్థ ఐయస్ఓ ధృవీకరణ పత్రాన్ని దేవస్థానం పేరున మంజూరు చేశారు. సదరు ధ్రువీకరణ పత్రాన్ని ఆదివారం ఉప కమిషనరు, కార్యనిర్వాహణాధికారి జే.ఏకాంబరంకు సంస్థ ప్రతినిధులు రామలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేమాలమ్మకు పొంగళ్లు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**

మండలంలోని పునబాక గ్రామంలో వెలసి ఉన్న వేమాలమ్మ దేవతకు గ్రామస్తులు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి పొంగల్లు పెట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతా కలిసి అమ్మవారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అమ్మవారికి పొంగల్లు పొంగించి గ్రామస్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరసయ్య, తిరుపతి జిల్లా బీసీ సంఘం వైస్ ప్రెసిడెంట్ అట్ల కిషోర్ గౌడ్, జనసేన పార్టీ యువ నాయకులు తాళ్ల రెడ్డి శ్రీనివాస్ , కేశువులు, తాళ్ళ యుగంధర్ గౌడ్, హరీష్ రెడ్డి, అట్ల అంకయ్య, సుమన్ రెడ్డి, అట్ల కుమార్, పునబాక యువత తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే మానసిక వికాసం... ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక, ఉల్లాసాన్ని పెంపొందించి మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. గత వారం రోజులుగా చిన్న తయ్యూరు గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన పిల్లారి కుప్పం టీంకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో 18 క్రికెట్ టీమ్‌లు పోటీలో పాల్గొన్నాయని, ప్రథమ స్థానంలో విజేతలుగా పిళ్ళారి కుప్పం క్రీడాకారుల టీం నిలవడంతో మొదటి బహుమతిగా రూ.40వేలు పారితోషికం అందించారు. ద్వితీయ స్థానంలో గంగాధర నెల్లూరు మండలానికి చెందిన బుక్కపట్నం గ్రామానికి చెందిన క్రికెట్ టీం రన్నర్‌గా నిలిచి 20వేల రూపాయలు పారితోషికం అందించారు. క్రీడాకారులను అందర్నీ ఎమ్మెల్యే అభినందించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక మినీ స్టేడియం తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలిపారు కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు గంధం నేని జయశంకర్ నాయుడు, జిల్లా టిడిపి నాయకుడు రాజశేఖర్ నాయుడు, గుండయ్య సూరి రెడ్డి, హిమాచలపతి రెడ్డి, జలంధర్ నాయుడు, హేమాద్రి యాదవ్ నాగరాజు స్థానికులు క్రికెట్ ఆర్గనైజర్ సురేష్ క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



## దినకర్‌కు ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా ఎన్నికైన తమిదలపాటి దినకర్ ను ఆయన మిత్ర బృందం ఘనంగా సన్మా నించారు. ఈ మేరకు ఆదివారం దినకర్ దంపతులను వారి నివాసంలో ఆయన మిత్ర బృందం జన, గజమాలతో సత్కరించి అబి నందనలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు కుటుంబ సభ్యులు శ్రీనివాస్, దేవరాజులు, చిన్న, శ్రీధర్, బాలకృష్ణ, రాము, ధనుంజయులు, శేఖర్, మణీ పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం, ఆదివారం రెండు రోజులు పాటు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచి కీర్తిశేషులు ఆర్ఎస్ సదాశివరాజు వారి కుటుంబ సభ్యులు మరియు బెంగళూరు చెందిన వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా జనార్ధన్ చౌదరి పుట్టినరోజు వేడుకలు

### శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరికి రఘు నాథ్ రిసార్ట్స్ వద్ద గల ఎమ్మెల్యే స్వగృహం వద్ద పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పులివర్తి నాని టిడిపి సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరికి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తినిపించారు. ఎమ్మెల్యే వెంట వచ్చిన పలువురు పార్టీ నాయకులు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అలిమినేని మధు, కత్తి సుధాకర్, మధు, శీను, జగదీష్, ధనుంజయులు, కె.ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



## శేషు దంతవైద్యశాల ప్రారంభం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఇరుగు శేషు నాయుడుపేట పట్టణంలో నూతనంగా శేషు మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించారు. డాక్టర్ ఇరుగు శేషు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన దంత వైద్యశాలలో పిప్పి పన్ను నివారణకై రూట్ కెనాల్ చికిత్స, ఎత్తు పళ్ళు వంకర పళ్ళు సరి చేయుట, చిన్నపిల్లల దంతవైద్య సంరక్షణ సేవలు, అందాన్ని పెంచే విధంగా కట్టుడపళ్ళు అమర్చుట, జిర్కోనియం క్యాప్‌లు అమర్చుట, ఇంపాల్ట్స్ ద్వారా కృత్రిమ దంతములు అమర్చుట వంటి ఎన్నో వివిధ రకముల సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. నాయుడుపేట పట్టణ పరిధిలోని ప్రజలు ఈ చక్కటి అవకాశం వినియోగించుకోవాలని తెలియచేశారు.



## తల్వాయిపాడులో బీజేపీ కార్యాలయం ప్రారంభం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాల్వాయిపాడు గ్రామం నందు భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోగుతొట్టి మురళి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏద్దల నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు. నూతన బీజేపీ కార్యాలయ భవనాన్ని పలు రకాల పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నత కోసం మండలంలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పని చేయాలాని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, గణేష్, వెంకటరమణయ్య, భరత్, కైలాష్, సునీల్, రమణయ్య, సుమన్, మణి రెడ్డి, మణి నాయుడు, వరలక్ష్మి బుజ్జమ్మ, కవిత పాల్గొన్నారు.



## జల్లికట్టు జోరు... యువకులు బేజారు

### నంబాలపల్లిలో వైభవంగా జల్లికట్టు... పశువులకు పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం నల్లవెంగనపల్లి పంచాయతీ లోని చింతల గుటలోఆదివారం జల్లికట్టు అత్యంత వైభవంగా జరిగింది. మొదటగా పశువులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గ్రామ దేవతకు పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. జల్లికట్టును వీక్షించడానికి చుట్టుపక్కల మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పశువుల కొమ్ములను అందంగా చెక్కి రంగులు వేశారు. కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క బొమ్మలను కట్టారు. అల్లేను ఏర్పాటు చేసి జనం పైకి కోడె గిత్తలను వదిలారు. జన సమూహాన్ని చూసిన కోడెగిత్తల పౌరుషం వెల్లుబుకింది. రంకెలు వేసి యువకుల పైకి పరుగులు తీసాయి. వాటిని నిలువరించే ప్రయత్నంలో పలువురు యువకులు విఫలం చెందారు. మరికొన్ని కోడె గిత్తలు యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి. కోడెగిత్తలను నిలువురించిన యువకులు ఆనందంతో పట్టీలు ఎత్తుకొని కేరింతలతో ఊరేగారు. జల్లికట్టును వీక్షించడానికి జనం అధిక సంఖ్యలో తరలిరావడంతో చింతల గుంటజనసంద్రంగా తయారైంది.





## నూతన వస్త్ర దుకాణం ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణం, భైరాగిపట్టడ, పద్మావతీ పార్క్ సమీపంలో "హైరా బొటెక్" నూతన వస్త్ర దుకాణం వైభవంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. రామచంద్రపురం మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, అర్చకులు కలసి పులివర్తి నాని దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వస్త్ర దుకాణంను నాని దంపతులు ప్రారంభించారు. ఈరోజు ప్రారంభించిన వస్త్ర దుకాణంలో మంచి లాభాలతో విజయం సాధించాలని,వస్త్ర దుకాణంలో చీరను కొని యజమానికి మొదటి బోని చేసి వ్యాపార దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు. బికాం(సిఎ)లో పి.వర్శిక 10 పాయింట్లు గాను 9.3పాయింట్లు, బీఎస్సీ (ఎంపిజి)లో జి.భవాని 9.28 పాయింట్స్, బిబిఎ గ్రూప్‌లో ఎం.రాకేష్ 8.97 పాయింట్లు బిఎస్సీ (ఎంఎస్‌జి)లో ఆర్.భువనేశ్వరి8.78పాయింట్స్, బీఎస్సీ(బిజెస్సి)లో ఎం.రేఖ 8.49 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటింగ్‌లో ఆరుగురు విద్యార్థులు 10కి 10 పాయింట్స్ మార్కులు సాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థిని, విద్యార్థులును కళాశాల చైర్ పర్సన్ శాంతనాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డి.సుధారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు బియ్యం వస్తువులు, దుస్తులు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** విజయవాడ బుడమేరు వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితులకు కుప్పం సాయి మాతా సేవ ట్రస్టు అండగా నిలిచి దసరా నేపథ్యంలో 250 మంది వరద బాధిత కుటుంబాలకు బియ్యం, వంట సామాగ్రి మరియు మరో 200 మంది వరద బాధిత కుటుంబాలకు నూతన వస్త్రాలు, చీరలు , రెడీమేడ్ దుస్తులు,దుప్పట్లు పంపిణీ చేశారు.విజయవాడ నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య నగర్ కట్ట, ఎల్ బి ఎస్ నగర్ , ప్రకాష్ నగర్ ప్రాంతాలలో పండగ పూట కుప్పం సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ ప్రజలు, అన్ని స్కూళ్లు, కళాశాలల సహకారంతో వరద బాధితులకు బియ్యం, వంట సామాగ్రి, నూతన వస్త్రాల సంచులను గడప గడపకు వెళ్లి పంపిణీ చేయడం జరిగినది. గత 15 రోజులుగా సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని ప్రజల నుండి స్కూళ్లు, కళాశాలల నుండి దాదాపు నాలుగు టన్నుల బియ్యం, నూతన వస్త్రాలు చీరలు, రెడీమేడ్ దుస్తులు, దుప్పట్లు విరాళాల రూపంలో సేకరించడం జరిగింది. దసరా పండుగ సందర్భంగా బియ్యం, వంట సామాగ్రి, నూతన వస్త్రాలు పంపిణీ చేయడం పట్ల ఆయా ప్రాంతాల వరద బాధిత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.అదే విధంగా కుప్పం ప్రజలకు వరద బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు, పునీత్ అంజన్, ప్రసాద్, అశ్వత్, రమేష్ పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిని, నిధులను అడ్డుకునేందుకు మాజీ ఎమ్మెల్యే యత్నం

**- ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి పోలీసులకు ఫిర్యాదు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గత 3 రోజులుగా వాట్సాప్ సోషల్ మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలపై స్పందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఆదివారం చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిని,నిధులను అడ్డుకునేందుకే సోషల్ మాధ్యమాలలో అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. మతిభ్రమించి కొందరు మా కుటుంబంపై నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా చేవన్న చేయలేని రోడ్డు మరమ్మత్తులు గెలిచిన 15 రోజులలో చేసి చూపించిన ప్రజల మనిషి గా పులివర్తి నాని అని గుర్తుంచుకోండి అన్నారు ఆయనకు వస్తున్న ప్రజాదరణ అభిమానాలను తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే చెవన్న నీచమైన రాజకీయాలకు స్వాగతం పలుకుతున్నారని నిన్ను చూసుకొని కొందరు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఏదో పత్రికలలో కథనాలు వచ్చాయని అవి మా పైనే వచ్చాయని సోషల్ మీడియా వేదికగా నిరాధారణమైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు. "పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగానే




కనిపిస్తుంది " అన్న సామెతను గుర్తు చేశారు. మీ ఆరోగ్యం పట్ల మాకు కూడా బాధ్యత ఉంది మీకు అనారోగ్య సమస్య ఉంటే మెరుగైన వైద్యం పొందగలరని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన హామీలు, అభివృద్ధి కార్యక్రమాలపై మా దృష్టి ఉందని మీ కుటుంబం 10 సంవత్సరాల పాలనలో నియోజకవర్గం 25 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందని దీని వలన నీ కుటుంబం అభివృద్ధి చెందిందే గానీ నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆమె మండిపడ్డారు,రహదారుల మరమ్మత్మలు, కొట్టుకుపోయిన వంతెనలను మీరు విస్మరించారు, కాని పులివర్తి నాని ఎమ్మెల్యే అయిన తర్వాత 15 రోజుల్లోనే ప్రధాన రహదారుల రోడ్లు వేశారని, మూడు నెలల్లోనే చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు సమస్యల పరిష్కరించారని, చంద్రగిరి స్మశాన వాటికకు ప్రణాళిక సిద్ధం చేశారని, కొద్ది రోజుల్లో పనులు ప్రారంభించడం కూడా జరుగుతుందని ఉద్యోగస్తుల బదిలీలలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగాయని ఆమె అన్నారు ,మేము తప్పు చేసి ఉంటే.... అవినీతికి పాల్పడి ఉంటే ఆధారాలు చూపుతూ ఆరోపణలు చేయండి. అంతే తప్ప మీరు 7 వేలు జీతానికి పనిచేస్తూ వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని ఆమె సవాల్ విసరారు మేము ఎన్నికల సమయంలో ప్రజల సమస్యల పైన ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ఉంటాం... అవినీతి అక్రమాల పునాదులపై జీవితాన్ని గడిపేవారు అందరూ తమలాగనే ఉంటారని భావించడం పొరబాటు అన్నారు. వాట్సప్ గ్రూపులను క్రియేట్ చేయటం చాలా సులభమని వాటిలో వచ్చిన ఆరోపణల పైన స్పందించటం విజ్ఞుల పని అని తెలిపారు. ఏది ఏమైనా తప్పుడు మెసేజ్లను పంపిన వారి పైన,వాటిని పంపటానికి ప్రోత్సహిస్తున్న వారిపైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రగిరి పోలీసులకు సుధా రెడ్డి ఫిర్యాదు చేశారు.



# ఘనంగా పార్వేటి ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలల్లో భాగంగా చివరి రోజు విజయదశమినాడు పార్వేటి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల నగరోత్సవంలో 108 మంది చిన్నారులు నవదుర్గ అలంకారం, కేరళ వాయిద్యం మంగళ వాయిద్యం ఓం నమశ్శివాయ అనే నామస్మరణ మధ్య శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి పారువేటి ఉత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. పారేటి ఉత్సవంలో 108 మంది నవదుర్గ వేషధారణలో ఉన్న చిన్నారులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణ అధికారి ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్ దంపతులు, దేవస్థానం అన్ని శాఖలు, అధికారులు సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# 15న చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : చిత్తూరు కలెక్టం

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 15 వ తేదీ మంగళవారం నకు మార్పు చేయడమైనదని, సమస్యల పరిష్కార నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారులు ఈ మార్పు ను గమనించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# మలేషియన్ అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పుదూరు పంచాయతీ సెక్రటరీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మలేషియన్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన పుదూరు పంచాయతీ సెక్రటరీ వెంకట రావు, హై జంప్‌లో గోల్డ్ మెడల్. ట్రిపుల్ జంప్‌లో సిల్వర్ మెడల్.. తిరుపతి జిల్లా నాయుడు పేట మండలం పుదూరు పంచాయతీలో... పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న గూటూరు వెంకటరావు ఆదివారం మలేషియన్ అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో భారత దేశం (ఇండియా) తరపున పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. మలేషియన్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌలాలంపూర్ లో జరిగిన 36వ మలేషియన్ ఇంటర్ నేషనల్ ఓపెన్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో హై జంప్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు.అదేవిధంగా ట్రిపుల్ జంప్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ పథకాలను ఇండియా మాస్టర్ అథ్లె టిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మంగ వరప్రసాద్ ఆధ్వర్యంలో,మలేషియన్ మాస్టర్ అథ్లెటిక్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ఎస్. శివప్రగాసం చేతులమీదుగా అందుకున్నారు.ఒక పక్క



ఉద్యోగ బాధ్యతలు నిర్వ హిస్తూ మరో పక్క అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించి మన దేశానికి (ఇండియా) మంచి పేరు తీసుకు వచ్చిన పంచాయతీ సెక్రటరీ వెంకటరావును పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది, నాయుడుపేట ప్రజలు అభినందిస్తున్నారు.

# శ్రీకాళహస్తి కైలాసగిరులు మీదుగా వంద అడుగులు..

**- దక్షిణ రింగ్ రోడ్డు నిర్మించడం బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయం**

**- ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం విజయదశమి పర్వదిన సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికా ర్జున నాయుడు, వారి తండ్రి లింగమనా యుడు పల్లి మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడులు ఊరందూరు గ్రామం వెళ్లి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మను కలిసి ఎంజీఎం గార్డెన్‌లో పండిన రుద్రాక్ష పండ్ల నుండి సేకరించిన 36 రుద్రాక్షలుతో తయారు చేసిన రుద్రాక్ష మాలను బహూకరించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి సుధీర్గంగా చర్చించారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయాలను వివరిస్తూ తనతో ఎల్లప్పుడూ శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి మాట్లాడేవారని ఐఐఐటి. ఐసర్ వంటి ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేసి అనేక పరిశ్రమలకు కేంద్రంగా శ్రీకాళహస్తిని అభివృద్ధి పరచారాని ఇంకా పూర్తి కాకుండా మిగిలిపోయిన అయన ఆశయాలను గుర్తు చేసారు. అందులో మొదటిది చెర్లోపల్లి దగ్గర ఆరు లైన్‌లు రోడ్ నుండి బూరుగమానుకండ్రిగ మీదుగా సువర్ణముఖి నదిని దాటి కైలాస గిరుల మీదుగా కాళంగి రోడ్డు చేరి అక్కడ నుండి ఎంజీఎం హాస్పిటల్స్ సర్కిల్ వరకు 100 అడుగులు దక్షిణ రింగ్ రోడ్డు నిర్మాణం వలన తిరుమల లాగా శ్రీకాళహస్తి కైలాస గురులు అభివృద్ధి చేయడం. రెండవది సోమశిల, సువర్ణముఖి కెనాల్ మధ్యలో ఆగిపోయిన 20 కిలోమీటర్లు కాలువ పూర్తి చేయడం. దీనివలన సువర్ణ ముఖి నదిలో నీటి నిల్వ పెరిగి పర్యాటక పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి చెందింప చేయడం. మూడవది దేవస్థానం దగ్గర వున్న గొడ్డేరు డ్రైన్‌ని డ్రైన్ కమ్ రోడ్డుగా అభివృద్ధి



చేసి దేవస్థానం దగ్గర ట్రాపిక్ ని మెరుగు పరచడం చెయ్యాలి. మూడు విషయాలను మల్లికార్జున నాయుడు బృందమ్మకి గుర్తు చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి వారి తండ్రి ఆశయం పైమూడు పనులను ప్రథమ ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు సిద్ధం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంజీఎం గ్రూప్ విద్య, వైద్యం, వసతి, పరిశ్రమలు ఏర్పాటు చేసి వందల మందికి ఉపాధి కల్పించి శ్రీకాళహస్తి ప్రజలకు సేవలందిస్తూ అందరికి ఆదర్శంగా ఉంటున్నందులకు ప్రత్యేకంగా బొజ్జల బృందమ్మ ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజల కోసం మెరుగైన ఆర్టీసీ సేవలు

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందించడం జరుగుతుందని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. శనివారం సాయంత్రం చిత్తూరు టూ డిపోలో చిత్తూరు టు వేలూరు రెండు నూతన బస్సులను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చిత్తూరు జిల్లాకు 70 నూతన బస్సులను మంజూరు చేసిందని ఇందులో భాగంగా చిత్తూరు నుండి వేలూరుకి వెళ్లడానికి బస్సు సర్వీసులు తక్కువగా ఉండడంతో ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకుని రాగా తక్షణం స్పందించి రెండు హైయర్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని నూతన టెక్నాలజీతో కూడిన ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వసంత్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, డిపో మేనేజర్ రూపశ్రీ ఇతర ఆర్టీసి అధికారులు, సిబ్బంది ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ కల్యాణ వెంకన్న చక్రస్నానం

## - సారె తీసుకుని వచ్చిన తుమ్మలగుంట గ్రామస్తులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.00 గంటల నుండి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు తిరుమంజనం సేవను నిర్వహించారు. అనంతరం పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

చక్రతాళ్వార్ పుష్కరణి నీటిలో మునిగినపుడు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. గత 9 రోజుల పాటు నిర్విఘ్నంగా సాగిన స్వామి వారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు చెవిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**ధ్వజావరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తి...**

శని రాత్రి 6.30 నుండి 7.30 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం, 7.30 నుండి 9.00 గంటల వరకు ధ్వజావరోహణం వైఖానస ఆగమమోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం అయ్యాయి. కాగా బ్రహ్మోత్సవాల్లో స్వామి వారికి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీ నుంచి సారె తీసుకుని వచ్చి భక్తితో సమర్పించారు. ఉత్సవాలలో ఆఖరు ఘట్టమైన చక్రస్నానంకు తుమ్మలగుంట వాసులు సారె తీసుకుని రాగా చెవిరెడ్డి ఎదురేగి స్వాగతం పలికారు.

# సింహ వాహనంపై ఏకాంబశ్వరి దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పెరుమాళ్ళపల్లి గ్రామంలో యాకారమ్మ (ఏకాంబరేశ్వరి) ఆలయంలో తొమ్మిది రోజులపాటు నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు ఏకాంబరేశ్వరి అమ్మవారు సింహ వాహనంపై పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాసి.దివాకర్ రెడ్డి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఆలయంలో పూలంగి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వచ్చి సింహ వాహనంపై విహరిస్తున్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజులు పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు మెట్టుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



# సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించాలి

**- యువత రాకతో మరింత ఉత్సాహం : బిజెపి నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో యువత సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించి భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నగంట భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని యువత బిజెపి పార్టీలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, బిజెపి నేతలతో కలిసి పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో బిజెపి పార్టీలోకి యువత రావడంతో మరింత ఉత్సాహం నింపుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి బూత్ లోనూ నూతన సభ్యత్వాలను నమోదు చేయాలని కోరారు. ప్రతి సభ్యుడు 100 మందిని చేర్చిలక సభ్యత్వం పొందాలన్నారు. తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారు అవుతారన్నారు. నూతనంగా పార్టీలో చేరిన యువతి అందరికీ అభినందనలు తెలిపి మరింత ఉత్సాహంతో బిజెపి అందించే సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వర ప్రసాద్, డాక్టర్లు పెనుబాల చంద్ర శేఖర్, శ్రీహరి రావు, నరేష్, మల్ల కుప్పం శేఖర్, పెనుబాల హర్షా, కవిత, జీవన్ రాయల్, కొండేటి ప్రేమ కుమార్, నవీన్ రాయల్, పగడాల ప్రభాకర్, మురళి, తేజ, పార్టీలో నూతనంగా చేరిన యువత పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనలుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజుల్లో అక్టోబర్ 14 నుండి 17 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికలు జారీ చేసిందని, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అధికారులు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంత ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. రానున్న నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు. ఈ మేరకు ఆయన ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలంటూ పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,అగ్నిమాపక, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరూ నివాసం ఉండవద్దని, అలాంటి ఇళ్లపై మునిసిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు ముందే సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తామని తెలిపారు. ప్రాజెక్ట్‌ల పరివాహక ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరూ వెళ్లొదని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకుగురైన వారికి తక్షణ చికిత్స అందేందుకు గ్రామ వార్డు సచివాలయం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

# తిరుమలలో కన్నుల పండువగా భాగ్ సవారి

**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన "భాగ్‌సవారి" ఉత్సవం ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు "భాగ్‌సవారి" ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ "భాగ్‌సవారి" ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈఓ సి. హెచ్. వెంకయ్య చౌదరి దంపతులు, పేష్కార్ రామకృష్ణ, పారు పత్తేదారు హిమత్ గిరి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.







## శివయ్య సేవలో

# ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రాహు కేతు పూజ దర్శనార్థం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు, నందమూరి వసుంధరకి శ్రీకాళహస్తి ప్రాముఖ్యత కలిగిన కలంకారి చీరను బహుకరించిన బొజ్జల రిషితా రెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రై సైకిళ్లు అందజేసిన రాజనేని రామానాయుడు ట్రస్ట్

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలం,చేడిమాల గ్రామంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసరావు నాయుడు దాతృత్వంతో దసరా పండుగ సందర్భంగా శనివారం వాకాడుకు చెందిన షేక్ బాబు, బత్తలాపురంకు చెందిన తలారి రాజేంద్ర, ఎల్లసిరికి చెందిన దాసరి సుబ్రహ్మణ్యం, పార్లపల్లికి చెందిన కుమార్ అనే నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిల్లను అందజేశారు. అలాగే పురిటిపాలెంకు చెందిన విజయమ్మ అనే క్యాన్సర్ వ్యాధిగ్రస్తురానికి జీవనాధారం కోసం తోపుడు బండిని ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వర్లు నాయుడు,చంద్రయ్య నాయుడు,బాబు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి మెరైన్ ప్రోడక్ట్స్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,ఓడూరు గ్రామ సమీపంలో "గాయత్రి మెరైన్ ప్రొడక్ట్స్" అనే రొయ్యల కంపెనీ ని ఆదివారం గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ కంపెనీ వలన తీర ప్రాంతంలోని ఆక్వా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి,తానంకి నానాజీ,గంటా మధుకృష్ణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ అండ్ ఫిస్ట్ లియో కేఫ్ ప్రారంభించిన నటి కీర్తి శెట్టి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక తిరుచానూరు రోడ్డు, మార్కెట్ యార్డ్ వద్ద ఫైర్ అండ్ ఫిస్ట్ లియోకేఫ్‌ను విజయదశమి సందర్భంగా శనివారం ప్రముఖ హీరోయిన్ కీర్తి శెట్టి చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కూటమి పార్టీల నేతలు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి నాయకులు బిఎల్ సంజయ్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**– ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామం వద్ద స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు చేపట్టకుండా శనివారం రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ట్రెంచ్ ఏర్పాటు చేశారు. పెద్దకనపర్తి వద్ద స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుక తోడేస్తున్నారన్న సమాచారం పలు దినపత్రికల్లో రావడంతో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. పెద్దకనపర్తి వద్ద ఇసుక తవ్వకాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తొట్టంబేడు తహశీల్దారు మధుసూదన్ రావును ఆదేశించారు. ఆ మేరకు ఆయన రెవెన్యూ, పోలీసు సిబ్బందితో వెళ్లి దారికి అడ్డంగా ట్రెంచ్ కొట్టి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. వీఆర్వో కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ నారాయణ, తలారి అంకయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా మూర్తి రతన్ టాటా చిరస్మరణీయుడు

**– ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపినాథ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త మానవతా వాది రతన్ టాటా చిరస్మ రణీయుడని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏపీటీఎఫ్ సభ్యులు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి ఘన నివాళి సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మాట్లాడుతూ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటుని ఆయన స్ఫూర్తితో నేటి పారిశ్రామిక రంగ వేత్తలు యువత ముందుకెళ్లాలని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ భారతదేశంలో విపత్కర పరిస్థితులలో ఏర్పడినప్పుడు స్వచ్ఛందంగా ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా స్వచ్ఛందంగా అండగా నిలబడిన రతన్ టాటా భారతదేశంలోని పారిశ్రామిక వేత్తలకు ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్,నాయకులు అమర్నాథ్ రెడ్డి,జగదీష్,మధు,నవీన్,వేణు,కృష్ణ,త్యాగరాజ్ నాయుడు, మూర్తి, వాసు, లక్ష్మిపతి, విజయకుమార్, యుగందర్, తదితరులు పాల్గొన్నారు.




## టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికల్లో.. వెంకీపురం పవన్‌ను గెలిపించుకుందాం

**– బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికల్లో అందరివాడు, ఆదర్శాలకు ఆద్యుడు, పెద్దలపట్ల గౌరవం,బాధ్యతల పట్ల శ్రద్ధ,తాను చేస్తున్న పనికి వన్నెతెచ్చిన వెంకీపురం పవన్ ను గెలిపించుకుందామని బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బిసిఈఎఫ్) నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వీహెచ్చే ఫంక్షన్ హాల్ నందు టీటీడీ ఉద్యోగుల ఆత్మీయ కలయిక సభ జరిగింది. ఈ సందర్భంగా బిసిఈఎఫ్ వ్యవస్థాపకుడు గోపాల్ మాట్లాడుతూ..వెంకీ పురం పవన్ బీసీల తరపున టీటీడీ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో డైరెక్టర్గా పోటీ చేయడం బీసీ సమాజానికే గర్వకారణమని అన్నారు. యువకుడైన పవన్ తన సర్వీసులో పెద్దలపట్ల గౌరవం బాధ్యతల పట్ల శ్రద్ధ సేవలు చేయుటకు అంకితమైన విధానం అనేకమంది బీసీలకు ఆదర్శప్రాయం అని కొనియాడారు. బీసీఈఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయడానికి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ప్రథమ అంకంలోని రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో బీసీ ఉద్యోగుల ప్రథమ మహాసభ ఏర్పాటు చేయడం,దానిని విజయవంతం చేయడం పవన్ యొక్క ప్రతిభకు కొలమానమని బి సి ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టా భాస్కర్ కొనియాడారు. అనంతరం గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ..పవన్ టిటిడి కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో డైరెక్టర్ గా విజయాన్ని సాధించి టిటిడి బ్యాంక్ చరిత్రలో అనేక విజయాలను అతను సాధించాలని ఆకాంక్షించారు. సమావేశంలో బీసీఈఎఫ్ నాయకులు మల్లికార్జున యాదవ్,గవ్వల ప్రసాద్, ముని కేశవులు, గిరి శ్రీనివాస్, వరుగొండ శ్రావణి, విశ్వనాథం, మురుగన్, రాగరు మునీంద్ర, వెంకటేష్, బాలకృష్ణ, జానకిరామ్, శేఖర్, రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ రుద్ర సహిత శతచండీ హోమం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బోడె రామచంద్ర యాదవ్ వాళ్ళ ఇంటి పరిసరాలు ఏర్పాటుచేసిన అమ్మవారికి ఆదివారం చండీ హోమం నిర్వహించారు. దుష్ట నివారిణి, కష్టసంహారిణీ సకలభయ హారిణిగా సమస్త లోకాలు కీర్తించబడే అమ్మవారిశ్రీ చండీ హోమం ను బోడె రామచంద్ర యాదవ్ కుటుంబ సభ్యులు నిర్వహించారుఉదయం నుంచి రుత్వికులు వేద పారాయణంతోపాటు హోమం నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ ప్రతిమకు వివిధ ప్రాంతాల నుండితెప్పించిన వివిధ సుగంధ ద్రవ్య తైల మధుర ఫలముల ను అమ్మవారికి సమర్పించారు శ్రీ చండీ హోమం లో పాల్గొనేందుకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. బోడే రామచంద్ర యాదవ్ దంపతులుచే హోమ ద్రవ్య సమర్పణ పూర్ణాహుతి మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం అమ్మ వారికి రామచంద్ర యాదవ్ దంపతులు వివిధ ప్రాంతాల నుండితెప్పించిన పూలతో అభిషేకం నిర్వహించారు అక్కడకి వచ్చిన భక్తులకు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగస్వాములనుచేశారు భక్తులు అమ్మలగన్నమ్మ ఆదిపరాశక్తి ముగ్గురమ్మల మూలపుటమ్మ కడుపు పెద్దమ్మ మాయమ్మ మహాతల్లి జగన్మాత జగజ్జనని లోకదాయని అయిన అమ్మవారినిభక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అమ్మవారి ప్రతిమను మంగళ వాయిద్యాలతో కోలాటం, డప్పుల సవ్వడిలతో, భజన బృందాల మధ్యఊరేగింపుగా తీసుకొని వెళ్లి నిమజ్జన చేశారు ఈ కార్యక్రమంలో బీసీ వై పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## తుఫాను పట్ల ప్రజలు అప్రమంగా ఉండాలి

**డక్కిలి మేజర్‌న్యూస్:** అల్పపీడనం తుఫాను కార ణంగా రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని డక్కిలి తహసిల్దార్ శ్రీనివాసులు వివిధ శాఖల అధికా రులను అప్రమత్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన తన కార్యాయంలో జరిగిన అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మూడు రోజులు పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు వచ్చే అవకాశాలు మెండుగా వున్నందున వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శలు గ్రా మాల్లో వుంటూ ప్రజలును అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాలు, తుఫాను సంబవిస్తే ఎలాంటి పరిపరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనెందుకు అధికారులు సిద్ధంగా వుండాలని కొరారు. డక్కిలి రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వీఆర్వోలు వాగులు వద్ద నీటి ప్రవాహన్ని అంచనా వేసి గ్రామస్తులను అప్రమత్తం చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన సిబ్బంది ఎవ్వరూ శెలవులు పెట్టరాదని హెచ్చరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువుల స్తితిగతులను తెలుసుకొని రైతులను అప్రమత్తం చేయాలని కోరారరు . ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.








## పాఠశాలకు మట్టి తోలిన మేఘ సంస్థ

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని పాలిచర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవస్థలపై స్పందించిన మేఘ సంస్థ మట్టి తోలి చదును చేసింది. ఆదివారం మేఘ సంస్థ పాఠశాలలో మట్టి తోలి చదును చేసింది. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాలిచర్లవారిపాళెం గ్రామ పర్యటన సమయంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యాకమిటీ సహకారంతో సమస్యను ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఏ సాగరమాల రహదారి నిర్మాణ గుత్తేదారుకు విద్యార్థుల సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన మేఘ సంస్థ ప్రతినిధులు ప్రధాన కార్యాలయంకు సమాచారం పంపి సిఎస్ఆర్ (కార్పరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) అనుమతి తీసుకుని పాఠశాల సమస్యకు పరిష్కారం చూపారు. వర్షాల సమయంలో పాఠశాల ఆవరణలో నీటి మడుగులా తయారయ్యేదని చిన్న పిల్లలకు ప్రమాదం ఎక్కడ జరుగుతుందన్న ఆందోళన చెందే వారమని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలిపారు. ఎంఎల్ఏ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన వెంటనే స్పందించి మేఘ సంస్థచే పరిష్కారం చూపిన ఎంఎల్ఏ సునీల్ కుమార్ కి పని పూర్తి చేసిన మేఘ సంస్థకు ఆయా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పని వద్ద పాఠశాల విద్యాకమిటీ బాధ్యులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు మాధవయ్య, గ్రామస్తులు ప్రవీణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పోలేరమ్మను దర్శించుకున్న తెదేపా నాయకులు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** విజయదశమి పండుగ, పార్థ సారథి అన్న పుట్టిన రోజు సందర్భంగా నెలవల విజయశ్రీ – పార్థ సారథి దంపతులును సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ దసరా పండుగ విజయదశమి నాడు గ్రామశక్తి శ్రీశ్రీ పోలేరమ్మ దర్శించుకున్న తెలుగు దేశం పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, దార్ల రాజేంద్ర,అవధానం సుధీర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపినటీడీపీ యువ నాయకులు మావుదూరు అయ్యప్ప, పలుకూరు ముత్యాలయ్య, రాంకీ, మావుదూరు అనిల్, వెంకట్ సాయి, పవన్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏడిఈగా చంద్రబాబు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల విద్యుత్ శాఖ ఏడిఈగా చంద్రబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇతను పన్నూరులో ఏఈగా పనిచేస్తూ పదోన్నతి పై కార్వేటి నగరం ఏడిఈ గా చంద్రబాబు బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్ఆర్ పురం వెదురుకుప్పం కార్వేటినగరం మండలాలకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. కార్వేటి నగర్ సబ్ డివిజన్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## జనసేన నాయకుడు వడివేలుకి నివాళులు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆలత్తూరు పంచాయితీ, టి టి కండ్రిగ గ్రామం, జనసేన పార్టీ నాయకుడు అనారోగ్యంతో వడివేలు (30 సంవత్సరాలు) మృతిచెందాడు. ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబానికి భరోసా కల్పించి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.20,000లు ఆర్థిక సహాయం అందించిన జనసేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్. గత ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు ఎనలేని కృషి చేశారని, ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, కార్వేటినగరం టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి అజిత్, జన సైనికులు పాల్గొన్నారు.

## తుఫాన్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో సోమవారం నుండి తుఫాను నేపథ్య ప్రభావంతో శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ. పోలీస్ అధికారులు. మండల పరిషత్. సచివాలయం ఉద్యోగులు. అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, ఎస్పీ ఆదేశాలు మేరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు సంబంధిత సూచనలు, సలహాలు ఆయన ఇచ్చారు. ఆర్టీవో కార్యాలయంలో అధికారులుతో ఆర్డీఓసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి. ఏర్పేడు. తొట్టంబేడు తహశీల్దార్లు, ఎంపీడీవోలు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు. డివిజన్‌లో చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, తహశీల్దార్లు, ఎండిఓలు, సంబంధిత పంచాయతీ అధికారులను వీఆర్వోలను ఆదేశించారు.

## భక్తులను ఆకట్టుకున్న హర్షిత నృత్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బహదూర్ పేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో దసరా మహోత్సవాల్లో సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా హర్షిత సూర్యకుమార్ భరత నాట్య కార్యక్రమం జరిగింది. శంకర శ్రీగిరి, దుర్గా కవిత్వం, హనుమాన్ చాలీసా, గణేశ పంచరత్నం, తీరాద విలయాటు పిల్లై. పాటలకు భరతనాట్యం చేసింది. అశేష భక్తులు పాల్గొని భరతనాట్యాన్ని కనులారా తిలకరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ చేతుల మీదుగా షీల్డ్, సర్టిఫికెట్ అందించారు.

## చిట్టి బాబును కలిసిన జర్నలిస్టులు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని పాలసముద్రం మండలం నుండి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, తిరుపతి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడుని వెదురుకుప్పం సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాలసముద్రం నుండి కాలినడకన తిరుమలకు గోవింద స్వామి భక్తులతో కలిసి వెళుతున్న చిట్టి బాబు నాయుడు ని పచ్చికాపలంలో కలిశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, చిల్లా గోవిందస్వామి, కామసాని మోహన్ రెడ్డి, పుల్లూరు రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు రాజశేఖర్ వర్మ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చదల్ల గ్రామంలో వెలసిన శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారం వైభవంగా పూర్తయ్యాయి. శనివారం మూలవిరాట్టుకు శ్రీ చాముండేశ్వరి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వైదికులు అమ్మవారికి శ్రీ చౌడేశ్వరి హోమం జయాధి హోమం ప్రాయశ్చిత్త హోమం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే మహా కుంభాభిషేకం మంత్రపుష్పం మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమాది క్రతువులలో పాల్గొన్న భక్తులకు ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి సహకరించిన రుత్వికులకు నిర్వాహకులకు భక్తులకు ప్రజలకు వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

ఎన్వీఆర్ కప్ టోర్నమెంట్ విజేత గోపిశెట్టిపల్లి....

గత తొమ్మిది రోజులుగా గ్రామంలో జరుగుతున్న ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా మండలానికి చెందిన గోపిశెట్టిపల్లి యూత్ క్రికెటర్ అసోసియేషన్ నిలిచింది. మొత్తం 62 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో పోటీలు తొలి రోజు నుంచి తుదిరోజు వరకు నిత్యం హోరాహోరీగా జరిగింది ఫైనల్స్లో గోపిశెట్టిపల్లి , ఏడూరు టీంలు తలపడ్డాయి. విజేతగా నిలిచిన గోపిశెట్టిపల్లి క్రికెట్ జట్టు రూ.50,116, రన్నర్స్ గా నిలిచిన ఏడూరు జట్టు రూ.30,116 బహుమతులు దక్కించుకున్నాయి మూడవ స్థానంలో ఫార్మర్స్ ఆర్మీ క్రికెట్ జట్టు 15,116 రూపాయలు దక్కించుకుంది. వీరికి ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యులు బహుమతులు అందజేశారు.



## ఎమ్మెల్యే నాని దంపతులకు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయడు సన్మానించి సత్కరించారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయడు ఆదివారం ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆయన సతీమణి సుధా రెడ్డిలను శాప్ ఛైర్మన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు.

## అమ్మవారు వేషధారణలో చిన్నారి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు విజయదశమి నాడు పార్వేటి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంభికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల నగరోత్సవంలో 108 మంది చిన్నారులు నవదుర్గ అలంకార కేరళ వాయిద్యం మంగళ వాయిద్యం ఓం నమశ్శివాయ అనే నామస్మరణ మధ్య శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి పారువేటి ఉత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. పారేటి ఉత్సవంలో 108 మంది నవదుర్గ వేషధారణలో ఉన్న చిన్నారులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణ అధికారి ఎస్ఎస్ చంద్రశేఖర ఆజాద్ దంపతులు, దేవస్థానం అన్ని శాఖ అధికారులు సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## గంగమ్మకు పొంగళ్ళు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం పంచాయతీ దాసరి కాలనీలో ఉన్న తిరుపతి శ్రీ గంగమ్మ ఆలయం వద్ద ఆదివారం పొంగళ్ళు పెట్టారు. దేవీ నవరాత్రులు సందర్భంగా చివరి రోజైన ఆదివారం మధ్యాహ్నం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రజలు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో దాసరి కాలనీలోని మహిళలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## క్రాకర్ హెూల్డర్స్ దరఖాస్తుకు ఈనెల ఆఖరు 16 తేదీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** క్రాకర్ హెూల్డర్స్ దరఖాస్తు ఆఖరి తేదీ ఈ నెల 16వ తేదీ వరకు మాత్రమే అని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు ఆయన మాట్లాడుతూ పుంగనూరు అగ్నిమాపక కేంద్రపరిధిలోపుంగనూరుటౌను,చౌడేపల్లి, సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లి, సదుము, కల్లూరు మరియు రొంపిచర్లలో2024 సంవత్సరం గాను టెంపరరీ క్రాకర్ హెూల్డర్స దరఖాస్తుసమర్పణకు ఈనెల16వతేదీపూర్తిఅవుతాయనివారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో టపాకాయలు పై ఏదైనా కేసు నమోదయి ఉంటే పోలీసు వారిక్లియరింగ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్క క్రాకర్స్ హెూల్డర్స్ గడువులోగా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడతాయన్నారు.

## హైవే రోడ్డుపై అగ్నిప్రమాదం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు హైవే రోడ్డుపై ఆదివారం అగ్నిప్రమాదం జరిగిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లో కెళితే పుంగనూరు టౌన్ భగత్ సింగ్ కాలనీ మదనపల్లి చిత్తూరు హైవే రోడ్డుపైన ఆదివారం ఉదయం 6.40 గంటలకు అగ్ని ప్రమాద జరిగింది లారీ వెనక టైరు పగిలి అగ్ని ప్రమాదం జరిగినట్లు లారీ డ్రైవర్ తెలియజేశారు. ఫైర్ సిబ్బంది అక్కడ చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. లారీ వెనక బాగం కొంతవరకు కాలిపోయిందని పుంగనూరు ఫైర్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీకి పితృవియోగం



**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీకి పితృ వియోగం కలిగింది. 786 రఫీ తండ్రి షేక్ చాన్ భాష ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. చాన్ భాషా పార్థివదేహాన్ని రఫీ నివాసం వద్ద ఉంచారు. ఈ సమాచారం అందుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలియజేశారు. అలాగే పట్టణంలోని పలు మసీదుల మతపెద్దలు, మార్కెట్ దుకాణదారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ చాన్ భాషా మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో పార్వతీ దేవి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలం లోని చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ రాజ రాజేశ్వరి దేవి అవతారంలో పార్వతి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం.. సామాన్య భక్తులకు పెద్దపీట

**సౌకర్యవంతంగా శ్రీవారి మూలమూర్తి, వాహన సేవల దర్శనం**

**టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల సంతృప్తి**

**టీటీడీ ఈఓ జె.శ్యామలరావు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు, సామాన్య భక్తులకు ఎలాటి ఆసౌకర్యాం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించిట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. టీటీడీ సిబ్బంది సంయమనంతో, ప్రణాళిక బద్ధంగా, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో సేవలందించారని తెలిపారు. టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో, అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో అక్టోబరు 4 నుండి 11వ తేదీ వరకు (8 రోజులు) నమోదైన వివరాలు.

**శ్రీవారి ఆలయం...** శ్రీవారి బ్రహ్మోత్సవాలో 6 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 15 లక్షల మంది భక్తులు శ్రీవారి వాహన సేవలు విక్షించారు. గరుడసేవనాడు 82,043 మంది దర్శించుకున్నారు. కాగా, గరుడసేవలో దాదాపు 3.5 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. 7 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్. విక్రయించిన మొత్తం లడ్డూలు 30 లక్షలు. హుండీ కానుకలు రూ.26 కోట్లు. తలనీలాలు సమర్పించుకున్న భక్తుల సంఖ్య 2.60 లక్షలు. భక్తులకు 32,713 గదుల కేటాయించాం. బ్రహ్మోత్సవాల్లో 475 లక్షల గ్యాలన్ల నీటి వినియోగం. కల్యాణవేదిక వద్ద వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శన నాడు -నేడు కాన్సెప్ట్‌తో ఫోటో ఎగ్జిబిషన్, అటవీ, శిల్ప కళాశాలలచే ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. తిరుమలలో పలు ప్రాంతాల్లో దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లతోపాటు, 32 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు. ఇందులో నాలుగు మాడ వీధులలో 23, ప్రధాన కూడళ్ళలో 9, ప్రత్యేకంగా తిరుపతిలో 7 డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశాం.

**అన్నప్రసాదం...** బ్రహ్మోత్సవాల 8 రోజుల్లో 26 లక్షల భోజనాలు, అల్పాహారం అందించడమైనది. గరుడసేవ నాడు 8.71 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం, 3.47 లక్షల మందికి టి, కాఫి, పాలు, బాదం పాలు, 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 4 లక్షల తాగునీరు బాటిళ్ళు, స్నాక్స్‌గా సుండలు, బిస్కెట్లు అందించడం జరిగింది.

**టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టులు...** హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 18 రాష్ట్రాల నుండి వచ్చిన 261 కళాబృందాల్లో 6,884 మంది కళాకారులు కళారూపాలను ప్రదర్శించారు. వాహన సేవలతో పాటు తిరుమల, తిరుపతిలో ప్రదర్శించిన కళాకృతులు విశేషంగా అకట్టుకున్నాయి. భక్తులు ఎంతో సంతోషించారు.

**ఉద్యానవన విభాగం...** శ్రీవారి ఆలయంతో పాటు పలు కూడళ్ళు, అతిథి గృహాల వద్ద శోభాయమానంగా పుష్పాల అలంకరణలు, పుష్పప్రదర్శన. బ్రహ్మోత్సవాలలో 40టన్నులు పుష్పాలు, 3.50 లక్షల కట్ ఫ్లవర్స్, 80 వేల సీజనల్ ఫ్లవర్స్ వినియోగం.

**ప్రజాసంబంధాల విభాగం...** రాంభగీచా-2లో మీడియా సెంటర్, కల్యాణవేదిక వద్ద నాడు - నేడు ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు. దాదాపు 7 రాష్ట్రాల నుండి విచ్చేసిన 4 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు. గతంలో ఉన్న 5 సమాచార కేంద్రాలతో పాటు తిరుమలలో మరో 5 సమాచార కేంద్రాలు, తిరుపతిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశాం. అదేవిధంగా భక్తులకు విరివిగా సమాచారం ఇచ్చేందుకు శ్రీవారి సేవకుల సహకారంతో దాదాపు 11 ప్రాంతాలలో మే ఐ హెల్ప్ యు కౌంటర్లను నిర్వహించాం. టీటీడీ కాల్ సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్, సమాచార కేంద్రాలు, మీడియా, శ్రీవారి సేవకుల ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాం. తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరోక ప్రాంతానికి ఉచితంగా రవాణా చేసేందుకు 14 ధర్మ రథాలను ఏర్పాటు చేశాం.

**ఎపిఎస్‌ఆర్‌టిసి...** 9.53 లక్షల మంది ఎపిఎస్‌ఆర్‌టిసి ద్వారా తిరుమలకు రాక పోకలు సాగించారు. గరుడసేవనాడు ఆర్‌టిసి బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు 2,764 ట్రిప్పుల్లో 97,402 మంది భక్తులను చేరవేశాయి. తిరుమల నుంచి తిరుపతికి 2,711 ట్రిప్పుల్లో 89,181 మంది భక్తులను చేరవేశాయి. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో పాలు పంచుకున్న అర్చక స్వాములు, అధికారులు, సిబ్బంది, కళాకారులు, శ్రీవారి సేవకులు, ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే, బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్నివిధాలా సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసు, ఆర్‌టీసీ, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బ్రహ్మోత్సవాల వైభవాన్ని భక్తులకు చేరువ చేసిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారు జామున 3 నుండి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమ యుక్తంగా స్నపనం నిర్వహించారు. ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు



పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై- లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖశాంతులతో ఉండడానికి- చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం' చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్నచిన్న లోపాలవల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్ని సంపూర్ణ ఫలాలు చేకూరడంకోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం. చక్రస్నానం (అవభృథం)లో శ్రీవారి సుదర్శనచక్రానికి (చక్రత్తాళ్వార్‌కు) పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీభూ సమేత మలయప్పస్వామికి 'స్నపన తిరుమంజనం' నిర్వహించారు. తర్వాత సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణిజలంలో ముంచి, స్నానం చేయించారు. ఆ దివ్యాయుధ స్పర్శవల్ల పవిత్రమైన పుష్కరిణి జలంలో భక్తసమూహం కూడా అదే సమయంలో స్నానం చేశారు. ఇందువల్ల ఈ ఉత్సవాలు చేసినవారికి, చేయించిన వారికి, ఇందుకు సహకరించినవారికి దర్శించిన వారికి ఈ ఉత్సవ యజ్ఞఫలం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల క్షేమం కోసమే నవచండీ యాగం

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజల క్షేమం కోసమే నవచండీయాగం నిర్వహించడం జరిగిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. చిత్తూరు నగరంలోని సంతపేటలో గల జిజెయం సుఖీభవ కన్వెన్షన్ హాల్లో తొమ్మిది రోజుల పాటు కొనసాగిన నవచండీ యాగం శనివారం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో సుపరిపాలన అందించాలని ఈ నవచండీ యాగాన్ని శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించామన్నారు. స్వామీజీ డాక్టర్ బాలకృష్ణ గురూజీ వారి శిష్య బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామన్నారు. ప్రజల జీవితాల్లో కష్టాలు తొలగి సుఖసంతోషాలతో ఆనందమయ జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ అందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. స్వామిజీ డా.బాలకృష్ణ గురూజీ మాట్లాడుతూ చిత్తూరు ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని రెండు నెలల క్రితం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నవచండీ యాగం చేయాల్సిందిగా కోరారని ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమంతో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. చిత్తూరు నియోజకవర్గం నలుమూలల నుండి పూర్ణాహుతి కార్యక్రమానికి తరలి వచ్చిన రెండు వేల మందికిపైగా మహిళలకు ఎమ్మెల్యే పసుపు కుంకుమలను వెండి భరణిలను కానుకలుగా అందజేసారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# ఘనంగా సమాచార హక్కు(సహ)చట్టం ఆవిర్భావ దినోత్సవం

**- 17 ఏళ్లుగా తొక్కి పెడుతున్నారు...**
**- కానరాని పారదర్శకత**
**- అడుగడుగున సహ చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికార యంత్రాంగం**
**- అధికార రహస్య చట్టం మాయలోనే అధికారులు**
**- సహచట్ట ఆశయాన్ని నీరు గారుస్తున్న అధికారులు**



**వి.కోట, మేజర్ న్యూస్:** పైసలు మావి.....లెక్కేది...అన్న నినాదంతో...ఎన్నో ఉద్యమాలు....మరెన్నో పోరాటాల ఫలితంగా.. పారదర్శకత.... జవాబు దారీతనమే లక్ష్యంగా పురుడోసుకున్న చట్టాన్ని పాతరేస్తున్నారు.....జాడ లేకుండా చేస్తున్నారు...కొర్రీలు..మెలికలతో..ముచ్చమటలు పట్టిస్తున్నారు.... పదహారేళ్లు గడిచినా రహస్య అంధకారాన్ని తుదముట్టించి పారదర్శక వెలుగులు విరజిమ్మేలా ప్రజల చేతిలో పాశుపతాస్త్రంగా మారాల్సిన చట్టాన్ని అడుగడుగునా తెగనరుకుతున్నారు.....తప్పుదోవ పట్టిస్తున్నారు....ఉక్కుపాదం మోపు తున్నారు..... అపహాస్యం చేస్తున్నారు.....ఆశయాన్ని నీరుగారు స్తున్నారు... తేనె వన్నె కత్తితో చట్టం కుతికలు కోస్తున్నారు....అధికార యంత్రాంగం అదుపులో సహచట్టం కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొంటోంది. పాలనలో పారదర్శకత..జవాబు దారితనమే లక్ష్యంగా..సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా నిలుస్తున్న సమాచార హక్కు చట్టం-2005,18వ ఆవిర్భావ దినోత్సవాన్ని సహ చట్టం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సహచట్ట పరిరక్షణ సమితి కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఎన్నో ఉద్యమాల ఫలితంగా సహ చట్టం అక్టోబర్ 12,2005 న అమల్లోకి వచ్చింది.దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి రాష్ట్రపతి కార్యాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్ని ప్రశ్నించే అధికారం సామాన్యుడికి దక్కింది.ఐతే చట్టం అమల్లోకి వచ్చి 17 ఏళ్ళు గడుస్తున్నా...సామాన్యులకు చట్టం పట్ల సరైన అవగాహన కల్పించుట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయి.సమాచారం ప్రజలకు తెలిస్తే ప్రశ్నిస్తారు.? అక్రమాలకు పాల్పడుటకు మార్గం వుండదన్న కుట్రతో బహిర్గతం చేయుటకు అదికారులు వెనుకడుగు వేస్తున్నారనేది బహిరంగ సత్యం..పాలనలో పారదర్శకత..అవినీతి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా..ప్రభుత్వ యంత్రాంగం అదుపులో వున్న సమాచారాన్ని ప్రతి పౌరుడు అందుకోవాలన్న ప్రజాస్వామ్య సంకల్పంతో నెలకొల్పిన చట్టం అపహాస్యానికి గురవుతోంది....అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం అడుగడుగున అడ్డుతగులుతోంది...కావాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది...ప్రజాధన సంరక్షణ ప్రజల చేతుల్లోనే అన్న ఆశయంతో ప్రజాధన జమా..ఖర్చులు ప్రశ్నిస్తే వాటిని అందకుండా చేయడం ప్రజాద్రోహమేనని సహ ఉద్యమకారులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అభివృద్ధి శాఖ,రెవెన్యూ శాఖ,సంక్షేమ శాఖ,పోలీసు శాఖ,వ్యవసాయం,ఉద్యాన,పశు సంవర్ధక,గ్రామ పంచాయతీ, విద్యా శాఖ, ఉపాధి హామీ,ఆరోగ్యశాఖ,మాతా శిశు సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్ శాఖ,జాతీయ రహదారుల శాఖ,గ్రామీణ నీటి సరఫరా శాఖ,విద్యుత్ శాఖ, కేంద్ర, రాష్ట్ర బ్యాంకులు తదితర శాఖ ఏదైనా సమాచార హక్కు చట్టాన్ని ఉక్కు పాదంతో తొక్కాలనే ఉద్దేశపూర్వకంగా ముందుకెళుతున్నారని ఉద్యమకారులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు..చట్టం నిర్దేశించిన వ్యవధి దాటిన అనంతరం కొందరు...వ్యవధి సమీపిస్తున్న ఆఖరి క్షణంలో మరికొందరు..సహ అభ్యర్థనల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా...దారుణంగా...వ్యవహరిస్తున్నారు..తమకు తోచినట్లు తెల్ల కాగితంపై..నాలుగు నల్ల గీతలు..రాసేస్తున్నారు.ఇదే సమాచారం అంటూ అసంపూర్తి లేఖలతో చట్టం గొంతు కోస్తున్నారు....దరఖాస్తుదారులు కోరిన విధంగా 100 శాతం సంపూర్ణంగా సమాచారమిచ్చిన శాఖలు ఏ ఒక్కటీ లేకపోవడం అధికార యంత్రాంగం నిలువెత్తు నిర్లక్ష్యానికి పరాకాష్ట.ప్రజాధనాన్ని వేతనాలుగా తీసుకుని ప్రజలకు సేవ చేయాల్సిన అధికార యంత్రాంగం చట్టం పట్ల వ్యవహరిస్తున్న తీరు గర్హనీయం.....చట్టం అమల్లోకి వచ్చిన 120 రోజుల లోపు స్వచ్ఛందంగా ప్రజలు కోరకుండానే అందించాల్సిన సహ చట్టం సెక్షన్ 4(1)(బి) సమాచారాన్ని సైతం తొక్కిపెట్టడం అధికార యంత్రాంగం కుట్రకు నిదర్శనం....పారదర్శకత,జవాబుదారీతనమే లక్ష్యమంటూ ప్రగల్భాలు పలుకుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు...వాటి సాధనే ధ్యేయంగా భారత పార్లమెంటు చేసిన చట్టాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వ అంగాలచే అమలు చేయించకపోవడం దారుణమని సహ ఉద్యమకారులు ఆక్రోశం వెళ్లగక్కారు.సహ ఉద్యమకారుల పట్ల అధికార యంత్రాంగం కక్షపూరితంగా నడుచుకుంటూ అధికార రహస్య చట్టాన్ని నెత్తికెత్తుకోవడమేంటని వారు నిలదీస్తున్నారు.ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలదే అయినప్పుడు వాటి లెక్కలు చెప్పాల్సిన బాధ్యత పాలకులది..అధికార యంత్రాంగానిది కాదా? అని ప్రశ్నించారు...చట్టం మేరకు సమాచారం ఇవ్వాల్సిన అధికారం యంత్రాంగం దరఖాస్తు దాఖలయితే..చాలు నాయకులు పంచ చేరుతున్నారు..బెదిరింపులు దిగుతున్నారు..అధికారులు,ప్రజాప్రతినిధులు ఏకమైనా...అరచేతితో సూర్యుని ఆపలేరన్న సత్యాన్ని తెలుసుకోవాలని హెచ్చరించారు. ఇకనైనా సహ చట్టాన్ని సక్రమంగా అమలు చేసేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని సహ చట్టం పరిరక్షణ సమితి ముక్త కంఠంతో డిమాండ్ చేసింది...పాలకుల్లో అవినీతి రహిత సమాజ నిర్మాణ ఆకాంక్ష....ఏ మాత్రం ఉన్న సహ చట్టాన్ని ప్రాథమిక స్థాయి విద్య నుండి ఉన్నత స్థాయి విద్య వరకు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టేలా తీర్మానించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో సహచట్టం పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గిరిబాబు, రమేష్, సురేంద్ర, హరి ప్రసాద్, శివ ప్రసాద్, గోపి, రామంజులు, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నగరి డివిజన్ వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా లోక నాధం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు కోదండన్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో నగరి పరిధిలోని మండలలతో విఆర్ఏ నగరిలో సమావేశం ఏర్పాటు వీఆర్ఏల సంఘం నగరి డివిజన్ అధ్యక్షులుగా లోక నాధం, ఉపాధ్యక్షులుగా వెంకటేశలు మరియు ప్రధాన కార్యదర్శిగా. బాబు, కోశాధికారిగా హరి, ఉప కార్యదర్శులుగా జగన్నాధం, పాండు రంగం ను శనివారం ఏకగ్రీవంగా నగరి డివిజన్ పరిధిలోని మండల విఆర్ఏల చేత జిల్లా నాయకత్వం ఎంపిక చేయడమైనది. ఈ సందర్భంగా వీఆర్ఏల ప్రధాన సమస్యల అయిన పే స్కేల్ సాధన మరియు ప్రమోషన్ల గురించి సమావేశం లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కట్టుబడి పోరాటాలకు సిద్ధంగా ఉండి వి ఆర్ ఏ ల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు ముందుండి నడవాలని కోరడమైనది కార్యక్రమంలో నగరి డివిజన్ పరిధిలోని మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద తులాభారం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం డీ ఎం పురం పంచాయతీలో ఉన్న పాత దేరాకండిగా సమీపంలో నేనే రమ్మ గుంట వద్ద వెలిసిన శ్రీశ్రీశ్రీ నైనేరమ్మ దేవస్థానం నందు ద్వారకా నగరానికి చెందిన ఇంజన్ శ్రీనివాసులు జ్యోతి దంపతులు వారి పిల్లలను తులాభారం వేయడం జరిగింది. తులాభారం వచ్చిన నగదును ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవ్వా తాతలు వెంకటయ్య చంద్రమ్మ సుబ్రహ్మణ్యం భారతి తదితరులు పాల్గొన్నారు.

## 4 వ సెమిస్టర్ ఫలితాల్లో ఐఆర్ఎం విజయభేరి

**కుప్పం, మేజర్ న్యూస్:** ఆదివారం విడుదలైన శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ డిగ్రీ నాలుగోవ సెమిస్టర్ ఫలితాలలో ఐఆర్ఎం కాలేజీ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ బి.యం.దయా నిధి తెలిపారు. బి.కం (సిఏ) విభాగంలో ఎస్.తులసి 10 పాయింట్లు గాను 9.19 పాయింట్స్, బిబిఏ గ్రూప్ విభాగం నందు ఎస్. హీనాకౌసర్ 10 పాయింట్లు గాను 8.97, బీఎస్సీ విభాగంలో కె.త్రిష 10 పాయింట్లు గాను 8.23 పాయింట్స్ మార్కులు సాధించి కుప్పం టౌన్ లో మొదటి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎస్. మానీషా,పీ.సూర్య కళ, ఇ.పవిత్ర,ఎస్.శ్వేత,ఎస్.జీవిత, సమియా తబ్బుసం, ఎం.అసిన్ తేజ్ విద్యార్థులందరిని ఛైర్మన్ బి.యం.దయానిది పుష్పగుచ్ఛంతో అభినందించారు.ఇంతటి ఘన విజయానికి కారుకులైన అధ్యపకులను,తల్లి తండ్రులును ఛైర్మన్, ప్రిన్సిపాల్ అభినందించారు.




## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.



## వన వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామి ఆలయములో శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్య నిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ చందనం అలంకరణ

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగా రమ్మ ఆలయంలో ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యా హ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుడుకు వీల్ చైర్ వితరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీకి చెందిన ఆర్కేఎం పురం గ్రామంలోని దివ్యాంగుడైన వినోద్ కుమార్ కు గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ పొన్న వీల్ చైర్ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినోద్ కుమార్ పుట్టుకతోనే దివ్యాంగుడని, అతనికి మెరుగైన వైద్య సహాయం కోసం జనసేన పార్టీ సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చేకూర్చారు. కార్యక్రమంలో వెదురుకుప్పం జనసేన పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, యువజన అధ్యక్షుడు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మురళి, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాఘవ, జన సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పచ్చలమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

**- కళ్యాణ మండపం నిర్మాణానికి**
**రూ.10 లక్షలు విరాళం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయదశమి సందర్భంగా పల్లమాలలో వెలసివున్న శ్రీ శ్రీ శ్రీ పచ్చాలమ్మ అమ్మవారిని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్సి వి నాయుడు శనివారం దర్శించుకున్నారు. శ్రీ శ్రీ శ్రీ పచ్చాలమ్మ అమ్మవారి నూతన కల్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నట్లు యస్సి వి నాయుడుకి తెలియజేయగా, తన వంతు సహాయంగా 10,00,000 పది లక్షలు రూపాయలు విరాలాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్సి వి నాయుడు ప్రకటించారు. కల్యాణ మండప నిర్మాణం పూర్తి అయ్యేవరకు సహాయ, సహకారాలు అందిస్థానని తెలియజేసారు. అనంతరం యువతకు భక్తి మార్గం గురించి యస్సి వి నాయుడు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా యస్సి వి నాయుడుతో సెల్ఫీలు కోసం యువతపోటీ పడి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ నాయుడు, హరిబాబు నాయుడు, కన్నయ్య నాయుడు, ఎక్స్ యంపిటిసి వీర రాఘవులు, యూనిట్ ఇంచార్జ్ సురేష్, జి. మునస్వామి ఆచారి, వెంకటకృష్ణ, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## అమ్మపాలెం మాతమ్మ కుంభాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే బి మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని అమ్మపాలెం గ్రామంలో మాతమ్మ కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి,రఘు కేశవ్ రెడ్డి,ఉన్నం వాసు నాయుడు, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టాలమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండమాన్ పురంలో పుట్టాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అమ్మవారినీ ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హేమ భూషణ్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి,ఉన్నం వాసు నాయుడు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం,కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, కుమార్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ :** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం టీటీడీ ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో అలిపిరి గరుడ సర్కిల్లో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సమితి అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గత 16 ఏళ్లుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 2500 మందికిపైగా భక్తులకు అన్నదానం చేయ డం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మావతి చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ భరత్, బర్డ్ ఆసుపత్రి డాక్టర్ క్రాంతి పాల్గొని అన్నదానం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రత్నం శెట్టి, మోహన్రాజ్, బెల్లకొండ ప్రసాద్, విజయకుమార్ రెడ్డి, అరుణ కుమార్, మురళి, మధు, ఉపేంద్ర, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ సౌజన్యంతో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, ఉద్యోగులు, పర్యాటక ప్రజలకు ఆదివారం శిల్పారామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభోదయం ఆసుపత్రి సిబ్బందిచే ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదరం, డాక్టర్ రెడ్డెప్ప, వీవీపీ అధ్యక్షుడు విజయ్కుమార్: డాక్టర్ గోవిందు, ఉమాపతి, అమ్మపల్లి నాయుడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ తేదీన ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం

**చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** నేడు జరగవలసిన ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 15 వ తేదీ మంగళ వారం నాడు నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయడానికి మంగళవారం ఉదయం 10:30 గంటలకు చిత్తూరు ఓల్డ్ డీపిఓ కు రావాలని చిత్తూరు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## సేవా బృందానికి శ్రీ వారి ఆశీస్సులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ తొమ్మిది రోజులపాటు సేవలందించిన సేవ బృందానికి శ్రీవారి ఆశీస్సులు కలగాలని అభయ హస్త సేవా మండలి శ్రీవారి భక్తులు చంద్రమౌళి, ప్రభాకర్ , జగన్నాథం కోరారు. శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అభయ హస్త గోవింద సేవా మండలి ఆధ్వర్యంలో అలిపిరి మార్గంగా తిరుమలకు వెళ్లే భక్తులకు తొమ్మిది రోజులపాటు ఉదయం ఏడు గంటల నుంచి టిఫిన్ తో పాటు మధ్యాహ్నం భోజనం మూడు గంటల వరకు భక్తులకు శ్రీవారి తిలకధారణతో మొదలు అన్నప్రసాదాలను, మజ్జిగను, భక్తులకు అందజేశామ న్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రమౌళి, పతాంజలి యోగ గురువు, ప్రభాకర్, సమాజ సేవకులు కృష్ణారెడ్డి, సంకల్ప హాస్పిటల్ డాక్టర్ సోమేశ్వర్, కొండా రామారావు, పాకాల కృష్ణమూర్తి, రోహిత్,షణ్ముఖ ప్రియ , హేమావతి, కొండా అనంతలక్ష్మి, కొండా సుదర్శన్ కుటుంబ సభ్యులు, యువరాజు, సురేష్ కుటుంబ సభ్యులు, జగన్నాథం మిత్రబృందం, గోవింద సేవ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**పలమనేరు మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రజా పోరాటాల రథసారథి సిపిఎం 14వ జిల్లా మహాసభలు ఈనెల 26,27 తేదీల్లో చిత్తూరులో జరుగుతున్నాయని వీటిని జయప్రదం కోసం ఆదివారం పలమనేరులో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ... జిల్లా విభజన అయినప్పటి నుంచి జిల్లాలో అనేక రకాల పోరాటాలు చేసిన సిపిఎం పార్టీ మహాసభలకు ప్రజలందరూ విరివిగా సహాయ సహకారాలు అందించి జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, నాయకులు ఈశ్వరయ్య ధనలక్ష్మి, సంజయ్, అంజి సిపిఐ నాయకులు చెన్నకేశవులు, మంజునాథ్, గుర్రప్ప,తదితరులు పాల్గొన్నారు

# తూపిలి పాలెం తీరంలో ఎగసిపడుతున్న కెరటాలు

**- 14 నుంచి 17 వరకు అప్రమత్తంగా ఉండాలని**
**- హెచ్చరికలు జారీ చేసిన మత్స్యశాఖ జేడీ నాగరాజ**

**వాకాడు మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వాకాడు మండల పరిధిలోని తూపిలిపాలెం వద్ద సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. ఈ నెల 14 నుంచి 17 వరకు నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ప్రభావం ఉన్నందున అధికారులు తీర ప్రాంతంలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మత్స్యశాఖ జేడీ. నాగరాజ తెలిపారు. తూపిలిపాళెం వద్ద సముద్రపు అలలు ఎవ్వెత్తున లేసి ఎగసి పడుతున్నాయి. దాదాపు 4 నుంచి 6 మీటర్లు వరకు అలలు ఎగసిపడుతున్నాయి. సముద్రం 6' మీటర్లు ముందుకు చొచ్చుకురావడం జరిగింది. సముద్రంపై వేట చేసే మత్స్యకారులు ఎవ్వరు వేటకు వెళ్ళరాదని ఆదివారం మత్స్యశాఖ జిల్లా అధికారుల నుంచి హెచ్చరికలు జారీ కావడంతో బోట్లు, మత్స్యకారులు ఒడ్డుకు చేరారు. గతంలో సంభవించిన పలు విపత్తుల కారణంగా జరిగిన నష్టాన్ని గుర్తు చేసుకున్న కొందరు లోతట్టు ప్రాంతాల మత్స్యకారులు తమ వేట సామాగ్రిని మిట్ట ప్రాంతాలకు చేర్చి గట్టి భద్రతతో జాగ్రత్త చేశారు. ఈ నేపథ్యంలో వాకాడు తహసీల్దార్ రామయ్యతో పాటు రెవిన్యూ, వివిధ శాఖల అధికారులు తుఫాను పై అత్యవసర సమావేశమయ్యారు. ముంపుకు' గురికానున్న తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మత్స్యకారులను వేట వెళ్లనీకుండా, పర్యాటకులను ఎవ్వరిని సముద్రం వద్దకు రాకుండా తగు 'జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులు పాటు సముద్రం వద్దకు ఎవ్వరిని అనుమతించబోమని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామయ్య తీర ప్రాంత గ్రామాల్లో ఈ నాలుగు రోజులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులను నియమించారు. ఉదయం నుంచి అడప్పుడు ఓ మోస్తారు వర్షం పడుతుంది. 'సముద్ర తీర' ప్రాంతానికి ఆనుకుని 14 గ్రామాలు ఉన్నాయి. అందులో 1980 మత్స్యకార కుటుంబాలకు సంబంధించి దాదాపు 7500 మంది జనాభా ఉన్నారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు గతగు చర్యలు చేపడుతున్నారు. ఈ విషయమై గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా గతంలో వరద ముంపుకు గురైన గ్రామాలను పరిశీలించారు.





## 20 వ తేదీ జరిగే చిత్తూరు జిల్లా స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సభను జయప్రదం చేయండి

**పలమనేరు మేజర్ న్యూస్ :** ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ ఐక్యం చేసి జిల్లా స్థాయిలో కాంట్రాక్టు ఔటసోర్సింగ్ అసోసియేషన్ ను సంస్థాగతంగా బలపరిచేందుకు ఈనెల 20వ తేదీ ఆదివారం స్థానిక చిత్తూరులో గల రెవెన్యూ భవన్ లో జరిగే జిల్లాస్థాయి అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సభ ను జయప్రదం చేయాలని కాంట్రాక్టు ఔటసోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా చైర్మన్ పి. బి. బాలసుబ్రమణ్యంలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలమనేరు మున్సిపల్ బాపూజీ ఉద్యానవనంలో ఆదివారం జరిగిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీ ఆదివారం చిత్తూరు రెవిన్యూ భవన్ లో జిల్లాస్థాయి సమావేశం జరుగుతుందని సమావేశానికి రాష్ట్ర స్థాయి కమిటీ వారు విచ్చేస్తున్నారు. కావున ఈ జిల్లా స్థాయి సభకు జిల్లాలోని అన్ని శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని మన బలాన్ని బలగాన్ని ప్రభుత్వం గుర్తించే విధంగా తరలివచ్చి



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హరికృష్ణ, నరేష్,శివకుమార్,మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ప్రశాంత్, రాజు,బాబు,వెటర్నరీ శాఖలో పనిచేస్తున్న రమణ,తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో నేడు 227 మద్యం షాపుల కేటాయింపు

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో 227 మద్యం షాపులకు కేటాయింపు లాటరీ పద్ధతుల్లో జరుగుతుందని తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారి నాగమల్లేశ్వర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, తిరుపతి- తిరుచానూరు మార్గంలోని శిల్పారామం ఫంక్షన్ హాల్ నందు ఉదయం 8 గంటలకి లాటరీ పద్ధతిలో ఆయా షాపులకు సంబంధించి కేటాయింపు ప్రారంభం జరుగుతుందని ఆయన తెలిపారు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దీనికి సంబంధించి డాక్యుమెంట్లను తమ వెంట తీసుకురావాలని ఉదయం 6 గంటలకు సంబంధిత అధికారులకు సమర్పించాలని వారు తెలిపారు ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత 227 మద్యం షాపులకు కేటాయింపు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు,

# నేటి నుండి పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు

**గూడూరు, మేజర్ న్యూస్:** పల్లె పండుగ ప్రగతికి అండ నినాదంతో నేటి నుంచి (14వ తేదీ) 20 వ తేది వరకు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్డీఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రేఖర్ రావు తెలిపారు. ఆదివారం గ్రామదేవత కోటమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్లతో ముప్పైవేలకు పైగా అభివృద్ధి పనులు, 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని, 3 వేల కీ .మీ సీసీ రోడ్లు, 500 కీ.మీ బీటీ రోడ్లు, 25 వేల గోకులాలు, 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రంచుల పనులు జరగనున్నాయన్నారు. ఈ పనుల వల్ల గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పాటు ప్రజల జీవనోపాధి మెరుగవుతుందని తెలిపారు. సిఎం చంద్ర బాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గంలో గ్రామసభల్లో ఆమోదం పొందిన పనులు ఎన్డీఏ శాసనసభ్యులు పాసీం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, కార్య



కర్తలు పాల్గొని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. జనసేన పీఓసి కె.మోహన్ మాట్లాడుతూ గతంలో రాష్ట్ర వ్యాప్తంగా పంచా యతీలో గ్రామసభలు నిర్వహించి పంచాయతీ శాఖ గిన్నిస్ రికార్డు సాధించిన విషయం విదితమే అందులో భాగంగా గ్రామ సభల్లో ఆమో దం పొందిన పనులు పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు మొ దలుపెట్టి జనవరిలోగా పూర్తి చేయనున్నారని, గ్రామాల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో చిల్ల కూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండల అధ్యక్షులు దామవరపు బాలసుబ్రమణ్యం, రౌతు శివకుమార్, గోను క్రాంతి, భాస్కర్, వెంకయ్య, నాగార్జున, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో కృపా లక్ష్మి పుట్టినరోజు వేడుకలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మికి పుట్టినరోజు వేడుకలను కొత్తపల్లి యువత నాయకుడు సాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి పిల్లలకు పెద్దలకు యువత మహిళలు గ్రామస్తులకు కేకులు ,మిఠాయిలు, పంచిపెట్టారు. సాము మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అందరికీ ప్రభుత్వ పథకాలు అందాయని దీని మరోసారి గుర్తుంచుకోవాలని కృపా లక్ష్మికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధరణి, శేషాద్రి ,ఆబురు ,యాకూబ్, కానిక రాజు ,నీలమ్మ, మరియమ్మ, దొరవేలు ,ధనుంజయ, భరత్ ,ధనుష్ ,సురేష్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఈనెల 21లోపు డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులముల, షెడ్యుల్డ్ తెగల అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష కొరకు ఉచిత బోధన, ఉచిత భోజన, వసతి సౌకర్యములతో మూడు నెలల పాటు అభ్యర్థులు శిక్షణ పొందుటకు http://jnanabhumi.ap.gov.in ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకొనుటకు 21 వరకు అవకాశం కల్పించడమైనది. అభ్యర్థుల వార్షికాదాయం రూ.2,50,000ల లోపు కలిగిన విద్యార్థులు అందరూ అర్హులని ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి తిరుపతి చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల సక్సెస్..వైసీపీకి చెంపపెట్టు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైసిపి పాలనలో తిరుమల బ్రహ్మోత్సవాలతో సహా ప్రతిదీ అపవిత్రమైందని, కూటమి పాలన వచ్చిన తరువాత జరిగిన బ్రహ్మోత్సవాల సక్సెస్‌తో గత వైసిపి పాలకులకు చెంప పెట్టుగా మారిందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియా ముందు కిరణ్ మాట్లాడుతూ గత వైకాపా ఐదేళ్ల బ్రహ్మోత్సవాల తరువాత ఈసారి లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరిగిందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో గరుడ సేవ రోజు స్థానికులను రానివ్వలేదన్నారు. టీటీడీ బోర్డును గత వైకాపా పాలకులు భ్రష్టు పట్టించారని దుయ్యపట్టారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అపస్మృత్తులు, ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించిన ఈవో శ్యామలరావుకు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరితో పాటు యావత్తు టీటీడీ సిబ్బందికి జనసేన తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు బ్రహ్మోత్సవాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ.. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కారకులయ్యారని కొనియాడారు. సమావేశంలో సుమన్ బాబు, మనోజ్, శ్రీనివాసులు, షరీఫ్, సాయిదేవ్, ఆది, సుధా, లోకేష్, ముని తదితరులు పాల్గొన్నారు.




## లక్ష తమలపాకులతో పూజలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కెఆర్.పాలెం దగ్గర ఉన్న సాయి సన్నిధి సత్సంగ మందిర్‌లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం మందిరం అధ్యక్షులు పాదర్తి రవీంద్రారెడ్డి, మందిరం కమిటీ అధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీషిరిడి సాయి బాబా 106వ మహా సమాధి సందర్భముగా ముందుగా 108 కొబ్బరికాయల నీటితో బాబాకు అభిషేకాలు చేశారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామ పూజలు చేశారు. మహా సమాధి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంచి పెట్టారు.



## ఘనంగా ఫైర్ అండ్ ఫెస్ట్ రెస్టారెంట్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు రోడ్డులోని మామిడి కాయల మండీల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ అండ్ ఫెస్ట్ రెస్టారెంట్‌ను దసరా పర్వదినమైన శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటి క్రితి శెట్టి ఫైర్ అండ్ ఫెస్ట్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తిరుమల శ్రీవారి పాదాల చెంతనున్న తిరుపతి నగరంలో అత్యంత విశాలమైన కుటుంబ సమేతంగా సంతృప్తిగా భోజనం చేసే సౌలభ్యంతో ఫైర్ అండ్ ఫెస్ట్ రెస్టారెంటు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. రెస్టారెంట్ అధినేతలు ఎనీ.ప్రవళిక, జీ.మహేష్ మాట్లాడుతూ ప్రజల కు నాణ్యమైన. మన్నికైన, నోరూరించే రుచికరమైన వంటకాలను అందించాలనే ఉద్దేశంతో ఫైర్ అండ్ ఫెస్ట్ రెస్టారెంట్లు ప్రారంభించామన్నారు. రెస్టారెంట్ రుచికి, శుచి ప్రత్యేకత ఉంటూ ప్రతి ఒక్కరు సంతృప్తికర భోజనం చేశామనే అనుభూతికి కలిగించే అత్యంత రుచికర వంటకాలు లభిస్తాయన్నారు. అంతేకాక పుట్టిన రోజులు, ఏదైనా కుటుంబ సమతేంగా జరుపుకునే కార్యక్రమాలకు అవసరమైన బ్యాంకెట్ హాల్, కేఫ్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు అరణి శ్రీనివాసులు, పులివర్తి నాని నరసింహయాదవ్, దంపురి భాస్కర్ యాదవ్, జేబీ శ్రీనివాస్, హేమంత్ కుమార్ యాదవ్, పాలగిరి ప్రతాప్, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, నగర ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని రెస్టారెంట్ అధినేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిషాసురమర్దినిగా అమ్మణ్ణి గ్రామోత్సవం

### సారె సమర్పించిన ఎమ్మెల్యే విజయశ్రీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రముఖ శక్తి దేవాలయాలలో ఒకటిగా పేరుగాంచిన సూళ్లూరుపేటలో వెలసి ఉన్న చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో గడిచిన తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవముగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగించారు. పదవరోజు అమ్మణ్ణికి అమ్మణ్ణికి మహిశాసుమర్ధిని అలంకారంతో గ్రామోత్సవం నిర్వహించారు,చివరి రోజు వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు సారెను తీసుకురావడం జరిగింది. ఆలయం వద్ద ఆమెకు సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి స్వాగతం పలికారు. గాలిగోపురం వద్ద నుండి ఎమ్మెల్యే సారె తీసుకొని మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ముందుగా చెంగాళమ్మ చెట్టు వద్దకు చేరుకొని అక్కడ పసుపు,కుంకుమతో పూజలు చేసిన అనంతరం ఆలయం ముందున్న సూలం వద్ద కూడా పూజలు చేసి గర్భాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి చెంగాళమ్మ పరమేశ్వరి పసుపు కుంకుమ సారెను సమర్పించడం జరిగింది. ఎమ్మెల్యేతో పాటు భర్త పార్థసారధి, తండ్రి మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం కూడా ఉన్నారు. అమ్మణ్ణి ఎదుట ఎమ్మెల్యే కుటుంబ సబ్యులకు సహాయక కమిషనర్ చేతులు మీదుగా ఆలయ మర్యాదలు అందజేశారు, అనంతరం ఉభయదాతలు రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు సహాయ సహకారాలతో అమ్మణ్ణికి మహిశాసుర మర్ధిని అలంకారం చేసి అలంకార పూజలు చేశారు. వేదపండితులు దసరా ఉభయదాతల చేత కుంకుమ పూజలు చేయించారు. ఈ వేడుకల్లో చివరి ఘట్టంగా అమ్మణ్ణి మహిశాసురమర్దిని అలంకారంతో గ్రామోత్సవంను అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, పచ్చవ మాధవనాయుడు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి పొర్లుకట్ల పనులను త్వరగా పూర్తి చేయాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం వద్ద స్వర్ణముఖి నది పొర్లుకట్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా ఆదేశించారు. ఆదివారం నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ పరిశీలించారు. పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుఫాను, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తాయని ఐఎండి హెచ్చరించడంతొ, భారీ వర్షాలు వరదలు వలన ఎటువంటి ప్రాణనష్టం,ఆస్తి నష్టాలు వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు సబ్ కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గంగన్నపాలెం వద్ద స్వర్ణముఖి నది పొర్లు కట్టలకు గండ్లు పడే అవకాశాలు ఉన్నాయని తాసిల్దార్ రామయ్య సబ్ కలెక్టర్‌కు సూచించారు, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు సహాయక చర్యలు చేపట్టేందుకు ముందస్తు ఏర్పాటు చేయాలని అధికారులును ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావు, ఇరిగేషన్ అధికారులు, ఇతర శాఖ ల అధికారులు ఉన్నారు.

**నాడు నేడు పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్...** వాకాడు మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు కింద జరిగిన పాఠశాల నిర్మాణం పనులను గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా పరిశీలించారు. సంబంధించిన అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వైకాపా నేత వినేష్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ఓజిలి, మేజర్‌న్యూస్:** వైకాపా యువ నాయకులు ఎద్దల వినేష్ రెడ్డివివాహం అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ఉదయం పండ్లూరు సమీపంలోని కిన్నెర హెూటల్లోఅతిరధులు ,ప్రముఖులు వైకాపా నాయకులు తేదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు,నడుమ మంగళ వాయిద్యాలతో, మేళతాళాలతో,వేద మంత్రాల నడుమవివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహవేడుకకు ఉదయం నుంచే అతిథులు, వైకాపా నాయకులు, తేదేపా నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, మండలం నలుమూలల నుంచి తరలివచ్చారు. ఈ వివాహానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి , కోడూరు గిరిధర్ రెడ్డి, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ,హాజరై వైకాపా యువ నాయకులు ఎద్దల వినేష్ రెడ్డి , హరిత, వధూవరులను వారు ఆశీర్వదించారు. నూతన వధూవరులకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు తేదేపా సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి, డాక్టర్ గోపీనాథ్, రామ్మోహన్ రెడ్డి,వైకాపా నాయకులు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్బాషా, కొండూరు దామోదర్ రాజు,పిండుకూరు మధు రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకట సుబ్బయ్య యాదవ్,మల్లికార్జున్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ వైకాపా సీనియర్ నేత ముమ్మడి సుబ్బారావు యాదవ్, బట్ట. అనిల్ కుమార్ యాదవ్, బట్ట పృధ్వి కృష్ణ యాదవ్, వెంకట సుబ్బరాజు, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.ఖలీల్ భాషా, సురేష్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రాజు, జరుగుమల్లి బాబు రెడ్డి, పుల్లారెడ్డి, వైకాపా నాయకులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ వివాహ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



